సామాన్యుడి ఆయుధం
T/AP/2024/0304/1072/41
ప్రజల అస్త్రం
తెలుగు దినపత్రిక
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
పేజీలు : 8
ప్రచురణ: ఆంధ్రప్రదేశ్ సంపుటి: 1 సంచిక: 332 పేజీలు: 6 మంగళవారం 15-4-2025 వెల: 5/రూ -

విలేకరులు కావలెను..

అస్త్రం తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్స్, నియోజకవర్గ ఇన్చార్జులు, మండల రిపోర్టర్లు కావలెను.. సీనియర్ రిపోర్టర్స్ కి ప్రాధాన్యత ఇవ్వబడును.. మరిన్ని వివరాలకు సంప్రదించండి.

ఎడిటర్. 89193 45606

## సుప్రీంకోర్టులో తెలంగాణ సర్కార్ కౌంటర్ దాఖలు

ఢిల్లీ: కంచ గచ్చిబౌలి భూముల వివాదానికి సంబంధించి సుప్రీంకోర్టులో కౌంటర్ దాఖలు చేసింది తెలంగాణ ప్రభుత్వం. ఈ భూముల వివాదంపై 16వ తేదీన సుప్రీంకోర్టులో విచారణ జరుగనున్న నేపథ్యంలో ముందుగానే తెలంగాణ ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేసింది. కంచ గచ్చిబౌలి భూములు అటవీ భూములు కావని తెలంగాణ సర్కార్ అంటోంది. దీనిని అనుసరించే కౌంటర్ దాఖలు చేసింది. 20 ఏళ్లుగా ఖాళీగా ఉండటం వల్ల అక్కడ పొదలు పెరిగాయని, అటవీ రెవెన్యూ రికార్డుల్లో వాటిని అటవీ భూములుగా పేర్కొనలేదనేది తెలంగాణ ప్రభుత్వ వాదన. ఆ భూములకు ఎలాంటి కంచలేదని, కంచె ఏర్పాటు చేసేందుకు తాము ప్రయత్నం చేశామని, ఈ భూముల్లో ఎలాంటి జంతువులు లేవని కౌంటర్ లో తెలంగాణ ప్రభుత్వం పేర్కొంది.




## చైనా స్మార్ట్‌ఫోన్లపై సుంకాలు

✦ ఎలక్ట్రానిక్స్‌పై కూడా: ట్రంప్ మినహాయింపు లేదని వెల్లడి

వాషింగ్టన్: ప్రతీకార సుంకాలు విధించినా, నేరుగా బెదిరించినా చైనా దారికి రాకపోవడంతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మండిపడుతున్నారు. ఆ దేశంపై మరింతగా కత్తులు నూరుతున్నారు. చైనా స్మార్ట్ ఫోన్లతో పాటు ఆ దేశ ఎలక్ట్రానిక్ వస్తువులపై సుంకాలు విధించనున్నట్టు ఆయన తాజాగా ప్రకటించారు. అవి ఎంత శాతమన్నది

2లో

## కొలువుల జాతర మొదలు పెడతాం

ఎస్సీ వర్గీకరణ అమల్లోకి రావడంతో ఉద్యోగాల భర్తీకి మార్గం సుగమం

శాఖల వారీగా ఖాళీల ఖరారుకు త్వరలో సమావేశం నిర్వహిస్తాం

మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడి ఎస్సీ వర్గీకరణ ఉత్తర్వులు విడుదల



హైదరాబాద్: రాష్ట్రంలో ప్రభుత్వ కొలువుల నియామకాల జాతర మొదలు పెడతామని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి, ఎస్సీ వర్గీకరణపై ఏర్పాటైన మంత్రివర్గ ఉప సంఘం చైర్మన్ ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చెప్పారు. రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ పూర్తి చేసి రాష్ట్రం చరిత్ర సృష్టించిందన్నారు. వర్గీకరణ అమల్లోకి రావడంతో ఉద్యోగాల భర్తీకి మార్గం సుగమమైందని, వర్గీకరణకు లోబడి త్వరలో ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగాల భర్తీకి చర్యలు వేగవంతం చేస్తామని తెలిపారు. సోమవారం సచివాలయంలో ఎస్సీ వర్గీకరణ ఉత్తర్వులను.. ఎస్సీ వర్గీకరణపై మంత్రివర్గ ఉపసంఘం కోచైర్మన్, మంత్రి దామోదర రాజ నర్సింహ, సభ్యులు పొన్నం ప్రభాకర్, దీనిపై ఏర్పాటైన వన్‌మ్యాన్ జ్యుడీషియల్ కమిషన్ చైర్మన్ జస్టిస్

## భూ వివాదాలు లేని తెలంగాణే మా లక్ష్యం

గత సర్కార్ రెవెన్యూ సిబ్బందిని దొంగలుగా చూపింది

చట్టాల్ని చుట్టంగా మార్చి వేల ఎకరాలు కొల్లగొట్టారు

రైతులు అన్నం పెట్టి, గౌరవించేలా సమస్యల్ని తీర్చండి

2లో



## ఎస్సీల పిల్లలకు అత్యున్నత విద్యే లక్ష్యం

## పేదరికం లేని సమాజాన్ని నిర్మిస్తా

రాజకీయమంటే మభ్యపెట్టడంకాదు..

దారి చూపడమని పది నెలల్లో చూపాం

ఒక్క కుటుంబాన్నైనా నాడు బాగు చేశారా?

ఇంకా కుటుంబాలను నాశనం చేశారు

వైసీపీ నాయకులపై చంద్రబాబు ధ్వజం

పొన్నెకల్లులో 369 కుటుంబాల దత్తత

గుంటూరు: "మీ జీవితంలో కనీసం ఒక్క కుటుంబాన్నైనా బాగుచేశారా? ఇంకా చెప్పాలంటే కుటుంబాలను నాశనం చేశారు. అలాంటి మీరా రాజకీయాల గురించి మాట్లాడేది?" అంటూ వైసీపీ నేతలను ఉద్దేశించి ముఖ్యమంత్రి చంద్రబాబు మండిపడ్డారు. రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ ప్రబోధించిన 'పే బ్యాక్ టూ ద సొసైటీ' స్ఫూర్తితోనే పీ4 కార్యక్రమం రాష్ట్రంలో ప్రారంభించామని తెలిపారు. ఎస్సీ విద్యార్థులు విదేశాల్లో చదవాలన్న కలను మళ్లీ నిజం చేస్తామని, అంబేడ్కర్ విదేశీ విద్యా దీవెనను తిరిగి ప్రారంభిస్తున్నామని ముఖ్యమంత్రి ప్రకటించారు. గుంటూరు జిల్లా పొన్నెకల్లు గ్రామంలో అంబేడ్కర్ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో రూ.102 కోట్లు విలువచేసే అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన

- మిగతా 2వ పేజీలో



## నిబంధనలు ఉల్లంఘించే మిల్లులను డీ-ట్యాగ్ చేస్తాం

✦ ఎన్టీఆర్ జిల్లాలో మంత్రి నాదెండ్ల పర్యటన

✦ రైతులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్న మంత్రి

✦ నిబంధనలు పాటించని మిల్లర్లపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరిక


రైతుల ప్రయోజనాలే ప్రభుత్వానికి ముఖ్యమని, ధాన్యం కొనుగోళ్లలో నిబంధనలు పాటించని, రైతులకు నష్టం కలిగించే మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకోవడానికి వెనుకాడబోమని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. ఎన్టీఆర్ జిల్లాలోని గొల్లపూడి

## రాజ్యాంగ విధ్వంసకారి కాంగ్రెస్


- ప్రధాని నరేంద్ర మోదీ ఆగ్రహం
- ఆ పార్టీ ఓటు బ్యాంకు అనే వైరస్‌ను వ్యాప్తి చేసింది
- కాంగ్రెస్ బుజ్జగింపు రాజకీయాలతో సామాన్య ముస్లింలు నష్టపోయారు
- ముస్లింలపై అభిమానం ఉంటే కాంగ్రెస్ అధ్యక్ష పదవి ముస్లింకు ఇవ్వాలి

హిసార్: కాంగ్రెస్ పార్టీపై ప్రధాని మోదీ మరోసారి నిప్పులు చెరిగారు. రాజ్యాంగ విధ్వంసకారిగా కాంగ్రెస్ మారిపోయిందంటూ ధ్వజమెత్తారు. ఆ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలను రెండో తరగతి పౌరులుగా మార్చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్ బుజ్జగింపు రాజకీయాల వల్ల సాధారణ ముస్లింలు ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నారని ఆవేదన వ్యక్తంచేశారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌ను కాంగ్రెస్ ఘోరంగా అవమానించిందని మండిపడ్డారు. సోమవారం హరియాణా రాష్ట్రం హిసార్‌లోని మహారాజా అగ్రసేన్ ఎయిర్‌పోర్టులో నూతన టెర్మినల్ బిల్డింగ్ నిర్మాణానికి ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు. అనంతరం హిసార్%-%అయోధ్య మధ్య తొలి కమర్షియల్ విమానాన్ని ప్రారంభించారు. అలాగే యమునానగర్ జిల్లాలోని దీనబంధు చోటూ రామ్ థర్మల్ పవర్ ప్లాంట్‌లో 800 మెగావాట్ల అల్ట్రా%-%క్రిటికల్

2లో



2లో






## మారుతున్న వాతావరణం..

- మండే ఎండలు.. పిడుగుల వాన.. తీవ్రంగా నష్టపోతున్న రైతులు
- నౌకాస్టుతో అప్రమత్తం చేసేందుకు వాతావరణ శాఖ యత్నం
- గ్లోబల్ వార్మింగ్ ప్రభావంతో మార్చిలోనే మే నెల స్థాయిలో ఎండలు
- వచ్చే నెలలో 50 డిగ్రీలు నమోదుకావచ్చని అంచనాలు

విశాఖపట్నం:చైత్రం ప్రారంభంలోనే మాడుపగిలే ఎండలు కాస్తున్నాయి. ఇదే సమయంలో నిమిషాల వ్యవధిలో కారుమబ్బులు కమ్ముకుని ఈదురుగాలులు, మెరుపులు, ఉరుములు పిడుగులతో ఒక్కసారిగా వాతావరణం మారిపోతోంది. ఆరుబయట ప్రధానంగా పొలాల్లో పనిచేసే కూలీలు, రైతులు, పశువులు, కాపరులు పిడుగులకు మృత్యువాత పడుతున్నారు. అనూహ్యంగా మారిపోతున్న వాతావరణతో పంట నష్టంతో పాటు ప్రాణ నష్టం వాటిల్లుతోంది. దీంతో రైతుల్లో ఆందోళన నెలకొంటోంది. అసాధారణ వాతావరణ మార్పులపై అందుబాటులోకి వచ్చిన 'నౌకాస్టు' విధానంలో హెచ్చరికలు జారీచేస్తున్నా ఉపశమనం లభించడం లేదు. సాధారణంగా మే నెలలో ఎండ తీవ్రతకు వాతావరణ అనిశ్చితి నెలకొని ఈదురుగాలులు వీస్తుంటాయి. పిడుగులుతో వడగళ్ల వానలు కురుస్తుంటాయి. అటువంటిది గ్లోబల్ వార్మింగ్ ప్రభావంతో మార్చి, ఏప్రిల్ నెలల్లోనే అసాధారణంగా ఎండలు పెరిగి రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. గత నెలలో దేశంలో అనేకచోట్ల 40 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అదే తీవ్రత రోజుల తరబడి

# ఎస్సీల పిల్లలకు అత్యున్నత విద్యే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

చేశారు. అనంతరం జరిగిన ప్రజావేదికలో ఆయన పాల్గొన్నారు. పీ4 కార్యక్రమంలో భాగంగా గ్రామానికి చెందిన 369 బంగారు కుటుంబాలను (నిరుపేద కుటుంబాలను) ఆయన మార్గదర్శులుగా ముందుకు వచ్చిన ప్రముఖులకు దత్తత ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తొలుత ఆయన అంబేడ్కర్ ఓవర్సీస్ విద్యా పథకం ద్వారా విదేశాల్లో చదువుకుని ఉన్నత ఉద్యోగాలు పొందిన అనిల్, కొరివి రత్నలతలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. వీరిలో రత్నలత ఆస్ట్రేలియాలో నెట్‌వర్క్ ఇంజనీర్‌గా, అనిల్ కెనడాలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నారు. "గతంలో జన్మభూమి కార్యక్రమానికి నేను పిలుపునిచ్చిన సమయంలో విదేశాల్లో ఉన్నత స్థానాల్లో ఉన్న ఎందరో రాష్ట్రంలో స్కూళ్లు కట్టించారు. ఆ విద్యావకాశాలను అందుకుని అనిల్, రత్నలత వంటి అనేక మంది జీవితాలు మార్చుకున్నారు. మనం ప్రభుత్వం తరుపున రూ.10 లక్షల చొప్పున వారి చదువులకు సహాయం చేశాం. వారు ఇప్పుడు ఏడాదికి రూ.60 లక్షలు చొప్పున సంపాదిస్తున్నారు. ఒకటి, రెండు కుటుంబాలను వారు కూడా దత్తత తీసుకోవడం బాగుంటుంది" అని చంద్రబాబు సూచించారు. ఇంకా ఆయన ఏమన్నారంటే.. "పేదరికం లేని సమాజానికి శ్రీకారం చుట్టా. ఆ సంకల్పాన్ని సాధించి తీరుతా. అర్థం చేసుకుంటే అందరికీ బంగారు భవిష్యత్తే.. 2004, 2019లాగా ఆలోచిస్తే..నాకు వైకుంఠపాళే. మళ్లీ మొదటికి వస్తుంది. తిరిగి పునర్నిర్మించుకోవాలి. 2019-24 మధ్య కాలాన్ని చూశారు. అంతటి అరాచకాన్ని ఎప్పుడూ చూసి ఉండరు. ఇప్పుడు తిరిగి రాజధానిని ప్రపంచం మొత్తం గర్వించదగ్గ గొప్ప వ్యక్తి, రాజ్యాంగ నిర్మాత, హక్కుల ప్రదాత అయిన అంబేడ్కర్ జయంతి రోజున పీ-4 కార్యక్రమం నిర్వహించడం సంతోషంగా ఉంది. అణగారిన, పేద కుటుంబంలో పుట్టిన అంబేడ్కర్ చదువుకోవడానికి బరోడా మహారాజు సహాయం చేశారు. ఆ విధంగా సహాయం చేయబట్టే బరోడా మహారాజు చరిత్రలో నిలిచిపోయారు. మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలామ్‌ను బ్రాహ్మణ కుటుంబం ఆదుకోబట్టే ఆయన అంతటి ఉన్నత స్థానానికి చేరుకున్నారు. పేదరికం లేని సమాజ సమాజ సాధన కోసం నేను సంకల్పం తీసుకున్నాను. అదే పీ-4 కార్యక్రమం." "గత ప్రభుత్వంలో పాలకులు అమరావతిని చంపేశారు. కులం, మతం, ప్రాంతాల వారీగా వైషమ్యాలు రగిల్చిన వారికి ప్రజలు బుద్ధి చెప్పారు. ప్రజల ఆశీస్సులతో అమరావతిని అత్యద్భుతంగా తీర్చిదిద్దుతాం. అమరావతికి దేశంలోని ప్రఖ్యాత విద్యాసంస్థలు రాబోతున్నాయి. ఇప్పటికే ఎస్ఆర్ఎం, విట్ కొలువుదీరాయి. అన్ని కాలేజీలను తీసుకొచ్చి విద్యార్థులకు నాణ్యమైన విద్య



అందిస్తాం. భవిష్యత్‌లో ఎస్సీ పిల్లలకు నాణ్యమైన విద్య అందించేందుకు మరిన్ని రెసిడెన్షియల్ స్కూళ్లు ఏర్పాటు చేస్తాం."

రాష్ట్ర పునర్నిర్మాణం కోసమే కూటమి కట్టాం

"రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాక ప్రజలకు స్వేచ్ఛ లభించింది. గత ప్రభుత్వంలో ఐదేళ్లు మాట్లాడాలంటేనే ప్రజలు భయపడ్డారు. నాలాంటి వారు కూడా బయటకురాలేని పరిస్థితి. ఇప్పుడు మన పాలనలో స్వర్ణయుగం రానుంది. ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించడమే కాకుండా నష్టపోయిన రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేయాలనే ఉద్దేశంతోనే జనసేన, బీజేపీతో కలిసి ఎన్నికలకు వెళ్లాం. సూపర్ సిక్స్ పథకాల ద్వారా పేదలకు అండగా నిలిచాం. ఆవిర్భావం నుంచీ కుల వివక్షపై టీడీపీ యుద్ధం చేసింది. జీవో నం..694 ప్రకారం జిల్లా, డివిజన్, మండల స్థాయిల్లో ఎస్సీ, ఎస్టీల సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక సెల్ ఏర్పాటు చేశాం. కుల వివక్ష చూపే వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టేందుకు ఆదేశాలు ఇచ్చాం. ఎస్సీ అట్రాసిటీ కేసుల పరిష్కారం కోసం ప్రత్యేక కోర్టులు పెట్టాం. ఎన్టీఆర్ నేషనల్ ఫ్రంట్ అధ్యక్షుడిగా ఉన్నప్పుడే అంబేడ్కర్‌కు భారతరత్న వచ్చింది. నేను యునైటెడ్ ఫ్రంట్ కన్వీనర్‌గా ఉన్నప్పుడే ఎస్సీ వర్గానికి చెందిన కే.ఎల్.నారాయణన్‌ను రాష్ట్రపతిని చేశాం." గుంటూరుజిల్లా పొన్నెకల్లులో ఏర్పాటు చేసిన ప్రజావేదిక కార్యక్రమం ఆద్యంతం ఉత్సాహభరితంగా సాగింది. మూడున్నర గంటలపాటు సాగిన సభలో సభికులకు విసుగురాకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు ఉపన్యాసం సాగింది. సభికుల్లో ఉత్సాహాన్ని నింపుతూ మొదలైన ఉపన్యాసం ఎన్నోరకాల భావోద్వేగాలకు వేదికైంది. చంద్రబాబు యువతలో జోష్ నింపుతూనే, వారికి బాధ్యత గుర్తుచేశారు. తమ తప్పులను సైతం నవ్వుతూనే అంగీకరిస్తూ, వైసీపీ అబద్ధపు ప్రచారాలతో అందరం మోసపోయామని వ్యాఖ్యానించారు.



# స్పందించిన పోలీసులు జిల్లా వ్యాప్తంగా తనిఖీలు

చీడికాడ అస్త్రం ప్రతినిధి: అనకాపల్లి జిల్లా కోటవురట్ల మండలం లోన కైలాసపట్నం విజయలక్ష్మి గణేష్ ఫైర్ వర్క్స్ లో చోటు చేసుకున్న ఘటనకు అధికారులు స్పందించారు. ఈ ప్రమాదంలో అనేకమంది మృతి చెందడంతో స్పందించిన జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు అనకాపల్లి జిల్లాలో గల ఫైర్ వర్క్స్ కార్మాగారాలపై పోలీసులు సోమవారం తనిఖీలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు చీడికాడ ఎస్సై బి సతీష్ మండలంలోని బైలపూడి సమీపానగల ఫైర్ వర్క్స్ గోదాము వద్దకు వెళ్లి నిల్వ సరుకుల వివరాలు అగ్ని ప్రమాద నివారణ చర్యలు వంటివాటిపై పూర్తిస్థాయిలో విచారణ నిర్వహించారు. గోదాముల్లో నిల్వ ఉన్న మందు గుండు సామాగ్రి వివరాలు వాటి సామర్థ్యం, సరుకు గడువు, అ సమీపన గల ప్రమాద నివారణ చర్యలు వంటి వాటిపై క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం మందు గుండు తయారు చేసే వారిని పిలిసి కౌన్సిలింగ్ ఇచ్చారు.

**వ్యాపారులపై దృష్టి సారించరా**

కైలాసపట్నం వద్ద జరిగిన ప్రమాద సంఘటనతో ఉలిక్కిపడ్డ ప్రభుత్వం ఆదేశాల మేరకు పోలీసు యంత్రాంగం గోదాములను తనిఖీ చేస్తున్న విషయం అందరికీ తెలిసిందే. అయితే దీపావళి సమయంలో విక్రయించేందుకు అనేకమంది కొనుగోలు చేస్తున్న మందు గుండు సామాగ్రి మిగిలిన వాటిని ఇళ్లల్లో నిలువ ఉంచుతున్నారు. ఈ ఏడాది కొనుగోలు చేసి విక్రయించినవి మిగిలిపోతే వాటిని నిల్వ ఉంచి వచ్చే ఏడాది మరల కొంత కొనుగోలు చేసి అవి ఇవి కలిపి విక్రయించడం అనకాపల్లి జిల్లాలోని అన్ని మండలాల్లో కొనసాగుతున్న విషయం జగమెరిగిన సత్యం. మందు గుండు నిలువ ప్రాంతాల్లో, తయారు చేసే వారిని విచారిస్తున్న అధికారులు, పోలీసులు, గ్రామాల్లో మందు గుండు నిల్వ చేసి ఉంచే వ్యాపారుల ఇళ్లల్లో ఎందుకు తనిఖీలు చేయడం లేదనేది అంత చికెను ప్రశ్నగా మారింది. గ్రామాల్లో విక్రయించేందుకు కొనుగోలు చేసిన మందును ఆయా గ్రామాల వ్యాపారులు తమ తమ ఇళ్లల్లో నిలువ చేసి ఉంచడం జరుగుతుంది. కర్మ ఖాళీ కైలాస పట్నంలో జరిగినట్లు ఏ ఇంటి వద్ద అన్న ప్రమాదం జరిగితే ఆ ప్రాంతంలో ఉన్న నివాసితులు అనేకమంది ప్రమాదాల బారిన పడక తప్పదు. ఇది తెలిసిన పోలీసులు అటువైపు కన్నెత్తి చూడకపోవడంపై పలు విమర్శలు తలెత్తుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామాల్లో మందు గుండు విక్రయించే వ్యాపారుల ఇళ్లల్లో సైతం తనిఖీలు చేసి కాలం చెల్లిన సరుకులు ఉంటే వాటిని నిర్మూలించడమే కాకుండా, కాలం ఉన్న వాటిని నివాస ప్రాంతాలకు దూరంగా నిలువ ఉంచేలా చర్యలు తీసుకోవాలని పలువురు అభిప్రాయాలు వ్యక్తపరుస్తున్నారు. దీనిపై పోలీసులు అధికారులు ఏ విధంగా చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే.

# చైనా స్మార్ట్‌ఫోన్లపై సుంకాలు

(మొదటి పేజీ తరువాయి)

సోమవారం వెల్లడిస్తానని తెలిపారు. "ఎలక్ట్రానిక్ వస్తువులకు నేను ప్రకటించిన సుంకాల మినహాయింపు చైనాకు వర్తించబోదు. వాటిపై కేవలం సుంకాల శాతం మార్పుచేర్పులు చేయబోతున్నామంతే" అని ఆదివారం ట్రంప్ వెల్లడించారు. "చైనా ఎలక్ట్రానిక్ వస్తువులకు సెమీ కండక్టర్ టారిఫ్‌లు వర్తించవచ్చని వాణిజ్య మంత్రి హెవార్డ్ లెట్నిక్ చెప్పుకొచ్చారు. అమెరికాకు అవసరమైన ఎలక్ట్రానిక్స్, సెమీ కండక్టర్లు, ఔషధాలు.. ఇలా అన్ని వస్తువులూ దేశీయంగానే తయారు కావాలన్నది అధ్యక్షుని ఆలోచన అన్నారు. స్మార్ట్‌ఫోన్లతో పాటు చైనా నుంచి దిగుమతయ్యే అన్నిరకాల ఎలక్ట్రానిక్స్ వస్తువులనూ ఆ దేశంపై విధించిన 145 శాతం టారిఫ్ నుంచి మినహాయిస్తున్నట్టు అమెరికా కస్టమ్స్ విభాగం శనివారం నోటీసులో వెల్లడించడం తెలిసిందే. ఈ అంశంపై రెండు రోజుల్లోనే ట్రంప్ పిల్లమొగ్గ వేశారు. ఆ నోటీసు వాస్తవం కాదంటూ సొంత సోషల్ మీడియా హాండిల్ ట్రూత్‌సోషల్‌లో పోస్టు పెట్టారు. అమెరికాకు ఎలక్ట్రానిక్స్ వస్తువుల సరఫరాపై త్వరలో నేషనల్ సెక్యూరిటీ టారిఫ్స్ ఇన్వెస్టిగేషన్స్ భేటీలో కూలంకషంగా చర్చిస్తామని చెప్పుకొచ్చారు.

# కొలువుల జాతర మొదలు పెడతాం

(మొదటి పేజీ తరువాయి)

షమీమ్ అక్తర్, ఇతరఅధికారులతో కలిసి ఉత్తమ్ విడుదల చేశారు. ఉత్తర్వుల తొలి ప్రతిని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ చారిత్రక అంశమని మంత్రి ఉత్తమ్ పేర్కొన్నారు. సుప్రీంకోర్టు తీర్పు వచ్చాక, దేశంలోనే వర్గీకరణ అమలు చేసిన తొలి రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని అన్నారు. వర్గీకరణకు సంబంధించిన గెజిట్ విడుదలతో పాటు నాలుగు జీఓలు జారీ చేశామని తెలిపారు. రాష్ట్రంలో వర్గీకరణ అమల్లోకి రావడంతో అతి త్వరలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో పాటు ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించనున్నట్లు మంత్రి చెప్పారు. ఈ సమీక్షలో శాఖల వారీగా ఉద్యోగ ఖాళీలు ఖరారు చేస్తామని, ఆ తర్వాత ప్రాధాన్యత క్రమంలో ఉద్యోగ ప్రకటనలు జారీ చేస్తామని అన్నారు. మంత్రి దామోదర రాజ నరసింహ మాట్లాడుతూ.. వర్గీకరణకు సంబంధించి రాష్ట్రంలో ఉన్న ఎస్సీ కులాల్లోని అన్ని వర్గాల నుంచి దాదాపు 8 వేలకు పైబడి వినతులు స్వీకరించినట్లు చెప్పారు. వాటిని కూలంకషంగా పరిశీలన చేయడంతో పాటు క్షేత్రస్థాయిలో పర్యటనలు చేసిన వన్‌మెన్ కమిషన్.. అభిప్రాయాలు స్వీకరించి వాటిని క్రోడీకరించి ప్రభుత్వానికి నివేదించిందని చెప్పారు.



# హనుమంతునిపాడులో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

హనుమంతునిపాడు అస్త్రం ప్రతినిధి: హనుమంతునిపాడు మండల కేంద్రంలో బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత, దళితుల ఆశాజ్యోతి, భారత రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి హనుసందీప్, ముఖ్య అతిథిలు గా మండల టిడిపి అధ్యక్షులు సానికొమ్ము తిరుపతి రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు ఉడుముల వెంకట సుబ్బారెడ్డి,కార్యక్రమ నిర్వాహకులు మురహరి నరసయ్య, కత్తి.తిరుపాలు, ప్రముఖ కాంట్రాక్టర్ బూసి రామకోటి రెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయులు చీకటి వెంకటసుబ్బయ్య , కోటపాటి శేషయ్య , రామినేని దయానందం (టీచర్), టిడిపి ఉపాధ్యక్షులు చావల. చిన్న వెంకటేశ్వర్లు, టిడిపినియోజకవర్గ రైతు ఉపాధ్యక్షులు గాయం రామిరెడ్డి , హనుమంతుని పాడు ఉప సర్పంచ్ కత్తి కిషోర్,టిడిపి నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు బలసాని కోటయ్య, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు తాతపూడి బుజ్జి, మండల తెలుగు యువత అధ్యక్షులు తాతిరెడ్డి వీరనారాయణరెడ్డి, గంటా రవి, దుగ్గెంపూడి అంకిరెడ్డి,దొడ్డిచింతల సర్పంచ్ స్థానికొమ్ము బ్రహ్మారెడ్డి, రాబర్ట్ కాటేపల్లి.చిన్న ఆవులయ్య, (ఉస్తెల లక్ష్మి నారాయణ బ్యాంకు ఆఫ్ ఇండియా)వేసపోగు రాజేష్, , మురహరి శ్రీనివాసులు, మురహరి శ్రీరాములు కత్తి జకరయ్య , ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది అంబేద్కర్ అభిమానులు, మేధావులు అధికారులు ప్రజలు విరివిగా పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.

# మారుతున్న వాతావరణం..

(మొదటి పేజీ తరువాయి)

కొనసాగుతూనే ఉంది. వచ్చే నెలలో కొన్నిచోట్ల 50 డిగ్రీల మార్కుకు ఉష్ణోగ్రతలు చేరుకునే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. వచ్చే నెలలో కురిసే అకాల వర్షాలు మరింత కలవరపెడతాయని ఆంధ్ర విశ్వవిద్యాలయం వాతావరణ విభాగం విశ్రాంత ఆచార్యుడు ఓఎసఆర్‌యూ భానుకుమార్ హెచ్చరించారు. వేసవి తీవ్రత పెరిగేకొద్దీ పొడిగాలి, తడిగాలి (తేమతో ఉండేది) ఒకచోట కలుస్తాయి. పొడిగాలి ఒత్తిడితో తడిగాలి పైకి లేచి క్యుములోనింబస్ మేఘాలు ఏర్పడతాయి. భూఉపరితలం నుంచి మేఘాలు పైకి వెళ్లే కొద్దీ దాంట్లో ఉష్ణోగ్రతలు తగ్గి.. ఆరు కిలోమీటర్లు దాటిన తరువాత మైనస్ డిగ్రీలు ఉంటుంది. దీంతో మేఘాల్లో మంచు గడ్డలు ఏర్పడతాయి. అలా 12 నుంచి 13 కిలోమీటర్లు ఎత్తు వరకు మేఘాల్లో మైనస్ 80 డిగ్రీలు ఉంటుంది. ఆరు కిలోమీటర్లు దాటిన తరువాత మంచు గడ్డల వల్ల మేఘాల బరువు పెరిగి, 12 నుంచి 13 కి.మీ.కు వెళ్లేసరికి బరువు భరించలేక ఆ మేఘాలు విచ్ఛిన్నమవుతాయి. దీనినే క్లౌడ్ బరస్ట్ అంటారు. ఆ క్షణాల్లో ప్రచండ వేగంతో గాలులు వీస్తాయి. అప్పుడే కళ్లు మిరుమిట్లు గొలిపేలా మెరుపులు, ఉరుములు సంభవిస్తాయి. పిడుగులు పడతాయి. ఇదంతా ఐదు నిమిషాలకు అటుఇటుగా ముగిసి భారీ వర్షం ప్రారంభమవుతుంది పైనున్న మంచుగడ్డలు కింద పడేటప్పుడు కొన్ని కరిగిపోగా మిగిలినవి వడగళ్లుగా భూమిపై పడతాయి. మొత్తం ప్రక్రియ గంటలోపే ముగుస్తోంది. క్యుములోనింబస్ మేఘాలు ఉధృతంగా ఉన్నప్పుడు ప్రజలు ఆరుబయట సంచరించవద్దని వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# రాజ్యాంగ విధ్వంసకారి కాంగ్రెస్

మోడ్రన్ థర్మన్ పవర్ యూనిట్‌కు శంకుస్థాపన చేశారు. రెండుచోట్లా సభల్లో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రమాదంలో పడ్డప్పుడల్లా రాజ్యాంగాన్ని అణచివేశారని చెప్పారు. మోదీ ప్రసంగం ఆయన వటల్లోనే... "దేశంలో నేడు దురదృష్టం ఏమిటో చూడండి. రాజ్యాంగాన్ని వ్యతిరేకించిన వ్యక్తులే నేడు అదే రాజ్యాంగాన్ని చేతిలో పట్టుకొని తిరుగుతున్నారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల అభివృద్ధికి పాలకులు కృషి చేయాలని రాజ్యాంగం చెబుతుండగా, కాంగ్రెస్ ప్రభుత్వాలు ఆయా వర్గాలను విస్మరించాయి. సమాజంలో సమానత్వం రావాలని అంబేడ్కర్ ఆశించారు. కానీ, కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంకు అనే వైరస్‌ను వ్యాప్తి చేసింది.

# నిబంధనలు ఉల్లంఘించే మిల్లులను డీ-ట్యాగ్ చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

మార్కెట్‌యార్డులో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన కలెక్టర్ ఎస్. లక్ష్మీశ, మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్‌తో కలిసి నేడు పరిశీలించారు. అనంతరం రాయనపాడు, పైడూరుపాడు ప్రాంతాల్లో పర్యటించి, ధాన్యం రాశులను పరిశీలించి, రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ంఈ సందర్భంగా పలువురు రైతులు మంత్రి ఎదుట తమ ఆవేదన వెలిబుచ్చారు. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకు మిల్లర్లు ధాన్యం కొనుగోలు చేయడం లేదని, తరుగు పేరుతో అధికంగా కోతలు విధిస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని వారు ఫిర్యాదు చేశారు. క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను తెలుసుకునేందుకే తాను పర్యటిస్తున్నట్లు మంత్రి రైతులకు తెలిపారు. అనంతరం మంత్రి మనోహర్ మాట్లాడుతూ, "నిబంధనలు ఉల్లంఘించే మిల్లులను డీ-ట్యాగ్ చేస్తాం. చట్టపరంగా చర్యలు తీసుకుంటాం. అవసరమైతే ఇతర జిల్లాల మిల్లర్ల ద్వారా అయినా ధాన్యం సేకరిస్తాం" అని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో మిల్లర్లకు చెల్లించాల్సిన రూ. 400 కోట్ల బకాయిలను కూడా తమ కూటమి ప్రభుత్వం చెల్లించిందని, మిల్లర్లకు అండగా నిలిచినప్పుడు వారు కూడా రైతులకు సహకరించాలని సూచించారు. ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల్లో ఎంత ధాన్యం పండినా, లక్ష మెట్రిక్ టన్నులు అయినా, రెండు లక్షల మెట్రిక్ టన్నులు అయినా ప్రభుత్వమే మద్దతు ధరకు కొనుగోలు చేస్తుందని మంత్రి హామీ ఇచ్చారు. రైతులు ఆందోళనకు గురై తక్కువ ధరకు ధాన్యాన్ని అమ్ముకోవద్దని సూచించారు. ఆర్‌బీకేల ద్వారా ప్రభుత్వానికి మద్దతు ధరకే ధాన్యాన్ని విక్రయించుకోవచ్చని, ట్రక్ షీట్ జనరేట్ అయిన 24 గంటల్లోపే ధాన్యం కొనుగోలు సొమ్ము నేరుగా రైతుల ఖాతాల్లో జమ అవుతుందని ఆయన భరోసా కల్పించారు. ఎన్టీఆర్ జిల్లాలో బుడమేరు వరదల కారణంగా దాళ్వా పంట ఆలస్యమైనందున, ఖరీఫ్‌లో నమోదైన ఈ-పంటను రబీకి మార్చేలా వెసులుబాటు కల్పించాలని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ చేసిన విజ్ఞప్తి మేరకు తక్షణమే అధికారులను ఆదేశించి, ఆ వెసులుబాటు కల్పించినట్లు మంత్రి తెలిపారు.

3
సామాన్యుడి ఆయుధం
T/AP/2024/0304/1072/41
అస్త్రం
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
ప్రకాశం - బాపట్ల
మంగళవారం 15-4-2025

# దళితుల ఆశాజ్యోతి అంబేద్కర్

## సి డి సి చైర్మన్ సుంకర శ్రీనివాస్



చీడికాడ అస్త్రం ప్రతినిధి: అంటరానితనం నిర్మూలించి దళితుల ఆశాజ్యోతి గా వెలుగొందుతున్న అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని చోడవరం సిడిసి చైర్మన్ సుంకర శ్రీనివాసరావు అన్నారు. అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా చీడికాడ మండల కేంద్రంలో గ్రామ శాఖ అధ్యక్షుడు పరవాడ మహేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అంబేద్కర్ విగ్రహానికి పూమాలలు వేసి నివాళులు అర్పించి కేక్ కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భీంరావ్ రాంజీ అంబేద్కర్ 1891 సంవత్సరం ఏప్రిల్ 14న అప్పటి సెంట్రల్ ప్రావిన్సెస్ లో సైనిక స్థావరమైన మహూం అను ఊరిలో (ఇప్పటి మధ్యప్రదేశ్ లో) రాంజీ మలోజీ సాక్పాల్, భీమాబాయ్ దంపతుల 14 వ చివరి సంతానంగా జన్మించాడనీ. అతని కుటుంబం ఆధునిక మహారాష్ట్రలోని రత్నగిరి జిల్లాలో అంబావడే పట్టణం (మందనగడ్ తాలూకాలో) వారు కావున మరాఠీ నేపథ్యం కలవారనీ. వీరు మహార్ కులానికి చెందినవారు. బ్రిటీష్ ఈస్ట్ భారతదేశం కంపెనీ యొక్క సైన్యంలో అంబేద్కర్ పూర్వీకులు పనిచేశారు. వీరి తండ్రి భారత సేవలు మోహౌ సైనిక స్థావరంలో బ్రిటీష్ సైన్యంలో పనిచేశాడు.భీమ్ రావ్ ను తండ్రి చాలా క్రమశిక్షణతో పెంచాడు. బాల భీమ్రావ్ ప్రతిదినం రామాయణ, భారత, తుకారం, మోరోపంత్ ల భజన గీతాలు గానం చేసేవారు.బాల్యములో అంబేద్కర్ ఎదుర్కొన్న అంటరానితన సమస్యమెహర్లను అస్పృశ్యులుగా పరిగణించిన కాలమది. వేసవిసెలవుల్లో మామగారున్న గోరెగావ్ కు భీమ్రావ్, అన్న, మేనల్లుళ్ళతో పాటు వెళ్ళాడు. అనుకున్నట్లు, మామ స్టేషన్కు రాలేకపోయారు. స్టేషన్నుండి, గ్రామానికి వెళ్ళటానికి బండిని కుదుర్చుకున్నాడు. కొంత దూరం వెళ్లిన తర్వాత బండివాడికి, వీళ్ళు మెహర్ కులస్థులని తెలిసింది. అందరినీ బండి నుండి దిగమన్నాడు. ఎండాకాలం. పిల్లలు ఆ బండివాణ్ణి బతిమాలు కొన్నారు. రెండింతలు బాడుగ ఇస్తామన్నారు. భీమ్రావ్ అన్న బండి తోలేటట్లు, బండివాడు నడచి వచ్చేటట్లు మాట్లాడుకున్నారు. ఆకలి దప్పులతో అలమటిస్తూ అర్ధరాత్రికి గోరేగావ్ చేరారు పిల్లలు. వీధికుళాయి నీరు తాగుతూ వున్న భీమ్రావ్ ను కొట్టి మంచినీరు త్రాగకుండా గెంటివేశారు. కులంపేర భీమ్రావ్ ను అవమానాలకు గురిచేశారు. రామ్, సతారా వదలి పిల్లల చదువుకోసం బొంబాయి చేరాడు. భీమ్రావ్ ఎల్ఫిన్స్టన్ హైస్కూల్ లో చేరి మెట్రిక్యులేషన్ పాసయ్యాడు. సంస్కృతం చదువు కోవాలని ఆశించాడు. కులం అడ్డు వచ్చింది. ఇష్టంలేకున్నా పర్షియన్ భాష చదివాడు. 16వ ఏటనే పెద్దలు అతనికి పెళ్ళి చేశారన్నారు. అటువంటి మహానీయుడిని ప్రతి ఒక్కరూ మననం చేసుకుంటూ ఉండాలని ఆయన ఆశయాలను నెరవేరుస్తూ రేపటి యువతకు ఆయన జీవిత గాథను తెలియజేయాలన్నారు . ఈ కార్యక్రమంలో ఎంపీపీ జయమ్మ, వైసిపి మండల శాఖ అధ్యక్షుడు రాజబాబు, కరగాన శివకుమార్, వైసిపి నేతలు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## జనసేన ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

దేవరాపల్లి అస్త్రం ఉత్తరాంధ్ర బ్యూరో: జనసేన నేతల ఆధ్వర్యంలో బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా మాడుగుల నియోజకవర్గంలోని దేవరాపల్లి మండలం ములకలాపల్లి, వాద్రపాలెం, నందిపల్లి, వాకపల్లి, గ్రామలో నిర్వహించిన వేడుకల్లో అనకాపల్లి జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి గుమ్మడి శ్రీరామ్ పాల్గొన్నారు. అంబేద్కర్ ఆయా గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాలకు, అంబేద్కర్ చిత్రపటాలకు పూమాలలో వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలు, దళితుల అభ్యున్నతికి అంబేద్కర్ విశేషంగా కృషి చేశారన్నారు. రాజ్యాంగం సృష్టించి నేడు మనకు రాజ్యాంగ విలువలను నేర్పిన ఘనత ఆయనదే అన్నారు. రాజ్యాంగం ప్రకారంగా అందాల్సిన హక్కులు చట్టాలను రూపొందించి నేడు ప్రజలు సుఖసంతోషాలతో ఉండేవిధంగా కృషి చేసిన మహానుభావుడని కొనియాడారు. అంటరానితనం నిర్మూలించి, ప్రతి ఒక్కరు సమానమే అనే భావనలో ఉండాలని కృషి చేసిన అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు భర్నికాల అప్పలకొండ కుమార్,బిజెపి దేవరాపల్లి మండల కన్వీనర్ చొప్ప గంగాధర్ ,బిజెపి మండల ఉపాధ్యక్షులు గొర్లిత్రినాధ్,కొనిశెట్టి ప్రకాష్ (బిజెపి సీనియర్ నాయకులు),మునుబర్తి మల్లేశ్వరరావు,తామరపల్లి నానాజీ,జై భీమ్ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు కె.సాయి సుందర్రావు, జనసేన కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్: వీఆర్ఏ సంఘ అధ్యక్షుడు నాగేష్



చీడికాడ అస్త్రం ప్రతినిధి: అణగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బీఆర్. అంబేద్కర్ అని చీడికాడ మండల వీఆర్ఏ సంఘం అధ్యక్షుడు నాగేష్ అన్నారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని సోమవారం నాతవరం మండలం లోని దిబ్బ పాలెం గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశంలో ప్రతీ ఒక్కరు ఇంత స్వేచ్ఛగా, స్వాతంత్రంగా జీవిస్తున్నారంటే దానికి కారణంగా అంబేద్కర్ రచించిన రాజ్యాంగమన్నారు. నేటి యువత అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో శ్రీను శేఖర్ సంతోషి కామేశ్వరి సూరిబాబు కామరాజు పాల్గొన్నారు.

## సత్తా చాటినా చైతన్య టెక్నో పాఠశాల విద్యార్థులు

కందుకూరు అస్త్రం ప్రతినిధి : స్థానిక చైతన్య టెక్నో పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు.శ్రీ చైతన్య టెక్నో పాఠశాలలో ఐ ఎన్ టి ఎస్ ఓ స్థాయి- 2 పరీక్ష లో ప్రతిభ చాటిన 4వ తరగతి చదువుచున్న దగ్గు జన్యశ్రీ గ్రాండ్ ప్రైజ్ క్రింద లాప్టాప్ సి బ్యాచ్ నందు 8వ తరగతి చదువుచున్న కోటి చెల్సియా హర్షల్ ఫస్ట్ ప్రైజ్ క్రింద ట్యాబు సాధించారు. ఈ ఇద్దరికి స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వర రావు చేతుల మీదుగా బహుమతులను బహుకరించారు. ఈ కార్యక్రమములో టీడీపీ పట్టణ అధ్యక్షుడు దామా మల్లేశ్వర రావు ప్రిన్సిపాల్ బి సురేష్ ఆర్ఐ వై అనిల్ కుమార్ కోఆర్డినేటర్ జి శ్రీనివాస అకడమిక్ డీన్ జి బ్రహ్మయ్య , సి బ్యాచ్ ఇంచార్జి తన్నీరు శివయ్య మ్యాథ్స్ హెచ్ ఓ డి హాజరత్తయ్య , ప్రైమరీ ఇంచార్జి పి సాయి శ్రీ , ఏవో డి సురేష్ నాయుడు పిల్లల తల్లితండ్రులు ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.



## కే. కోటపాడులో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



కె.కోటపాడు, అస్త్రం ప్రతినిధి: అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ పాటించవలసిన అవసరం ఉందని మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీసర్పంచ్ దోకల లక్ష్మీనరసింహమూర్తి అన్నారు. మండల కేంద్రమైన కే కోటపాడు లో సోమవారం అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా దోక్లా లక్ష్మి నరసింహ మూర్తి మాట్లాడుతూ కే .కోటపాడు రెల్లి వీధిలో అంబేద్కర్ జయంతోత్సవాలు ఇంత ఘనంగా జరుపుకోవడం అభినందనీయం అన్నారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వడ్డాది కోటేశ్వరరావు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలు గురించి సుదీర్ఘంగా మాట్లాడారు. అంబేద్కర్ ఒక్క దళితులకే కాదని అందరికీ దేవుడన్నారు. ప్రతి గ్రామంలోనూ మెయిన్ సెంటర్లలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలు పెట్టడం మంచిదన్నారు. అనంతరం కే కోటపాడు సర్పంచ్ ఎర్రంశెట్టి భవాని మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను అందరము పాటించవలసిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ సర్పంచ్ భూపతి కోటేశ్వరరావు, ఎర్రం శెట్టి గురయ్య, భూపతిక ఈశ్వరరావు, భూపతి త్రినాథ్, మొల్లి గంగ నాయుడు, రొంగలి చిరంజీవి, రమేష్ పాల్గొన్నారు.

## 15 లక్షల సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ



చోడవరం అస్త్రం ఉత్తరాంధ్ర బ్యూరో : చోడవరం నియోజకవర్గం లో 29 మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులను ( సుమారు 15 లక్షలు) ఎమ్మెల్యే కె ఎస్ ఎం ఎస్ రాజు సోమవారం పంపిణీ చేశారు. నియోజకవర్గంలోని అనేక రకాల ప్రమాదాలకు గురైన వారు, ఆసుపత్రిలో చికిత్సలు చేయించుకున్న వారికి సుమారు 29 మంది లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులను అందజేశారు, పేద బలహీన వర్గాలకు కూటమి ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి కార్యకర్తలు, అభిమానులు కూటమి నేతలు బాధితులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అమరజీవి 125వ జయంతి ఉత్సవానికి ఎమ్మెల్యే ఇంటూరికి ఆహ్వానం



కందుకూరు అస్త్రం ప్రతినిధి : కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం సాయంత్రం కందుకూరు పట్టణానికి చెందిన ఆర్యవైశ్యులు అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం కనిగిరి ఎంబీఆర్ కళ్యాణ మండపం నిర్వహిస్తున్న అమరజీ శ్రీ పొట్టి శ్రీరాములు 125వ జయంతి ఉత్సవాలకు కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అమరజీవి త్యాగ ఫలితంగా తెలుగు రాష్ట్రం ఏర్పడిందని వారిని స్మరించుకోవడం అందరి కర్తవ్యం అన్నారు. ఇలాంటి త్యాగమూర్తుల త్యాగాలను ప్రజలకు గుర్తు చేస్తూ కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించటం ఎంతో గర్వంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో హరణి ప్రజా వైద్యశాల డాక్టర్ తన్నీరు మల్లికార్జున రావు, ఆర్యవైశ్య నాయకులు మురారి శెట్టి సుధీర్ కుమార్, డాక్టర్ చెక్కా వెంకట కేశవరావు, తాతా లక్ష్మీనారాయణ, కోటా కిషోర్ బాబు, బొగ్గవరపు సత్యనారాయణ, ఇస్కాల మధు, కంకణాల వెంకటేశ్వర్లు, కీర్తి సెల్ శ్రీను, వేమూరి సుధాకర్, మురారి శెట్టి వెంకటేష్, రాజా, శ్రీను ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

## కేజీబీవీ లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



కనిగిరి అస్త్రం ప్రతినిధి : రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు సోమవారం కనిగిరి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో టీచర్ రాంమోహన్, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.కార్యక్రమానికి హాజరైన ముఖ్య అతిథులు ఆయన సేవలను స్మరించుకొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, సామాజిక సంస్కర్తగా ఆయన చేసిన కృషిని స్మరించుకుంటూ, సామాజిక న్యాయం, సమానత్వ సాధన కోసం ఆయన ఆదర్శాలను అనుసరించాలన్నారు.కనిగిరి పోలీస్ సి ఐ షేక్ ఖాజా వలి మాట్లాడుతూ రాజ్యాంగాన్ని రచించి ప్రజలకు కావాల్సిన అవసరాలను, హక్కులను తెలిపిన గొప్ప మహా నాయకుడు అని కొనియాడారు. ప్రజలకు రిజర్వేషన్లు, హక్కులు కల్పించిన గొప్ప నాయకుడన్నారు. సమాజంలో ఎలా నడుచుకోవాలో రాజ్యాంగంలో క్లుప్తంగా రచించి ప్రజలకు అందించిన గొప్ప మహనీయుడని పేర్కొన్నారు.టీచర్ రాంమోహన్ మాట్లాడుతూ బాలికలు మంచిగా విద్యనభ్యసించి ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయసాధనలో, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా టీచర్ రాంమోహన్ సహకకారంతో ఆయన జీవిత చరిత్రపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు చైర్మన్, సి ఐ చేతులు మీదగా బహుమతులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హసీనా బేగం,గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ ఆర్ టి సి కండక్టర్ రమేష్ బాబు, ఉపాధ్యాయుడు పి. మాలకొండయ్య,ఎరువారి పల్లి సర్పంచ్ దమ్ము వెంకటయ్య, జర్నలిస్ట్ ఆగస్టిన్, సర్పంచ్ దశరథ, అంబేద్కర్ యూత్ నాయకులు, బి ఓ ఐ ఉద్యోగి యు. లక్ష్మీనారాయణ,రాయని రాజేష్,దమ్ము శ్రీను, కె జి బి వి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సామాన్యుడి ఆయుధం
T/AP/2024/0304/1072/41
4
అస్త్రం
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
ప్రకాశం - బాపట్ల
మంగళవారం 15-4-2025

# అంబేద్కర్ స్ఫూర్తితో అన్ని వర్గాల అభివృద్ధి :ఎమ్మెల్యే దామచర్ల





ఒంగోలు అస్త్రం ప్రతినిధి: సమ సమాజ స్థాపన కోసం ప్రభుత్వం అవిశ్రాంతంగా పోరాడిన బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ స్ఫూర్తితో అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమం దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన రావు అన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకుని సోమవారం ఒంగోలులోని అంబేద్కర్ భవన్ లో జరిగిన వేడుకలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, సంతనూతలపాడు శాసనసభ్యులు బి.ఎన్. విజయ్ కుమార్, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాతలతో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి పుష్పాంజలి ఘటించారు.ఈ సందర్భంగా దామచర్ల జనార్ధన రావు మాట్లాడుతూ అంబేద్కర్ గొప్ప మేధావి, దార్శనికుడు అని కొనియాడారు. అణగారిన వర్గాల అభివృద్ధి కోసం ఆయన ఎంతో ముందు చూపుతో ఆలోచించారని అన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం కూడా ఆయా వర్గాల ప్రజల అభివృద్ధి, సంక్షేమం విషయంలో ఇదే దృక్పథంతో వ్యవహరిస్తున్నట్లు చెప్పారు. బడ్జెట్లో చేసిన కేటాయింపులే దీనికి నిదర్శనమని తెలిపారు. ఎస్సీ, ఎస్టీల కాలనీలలో సిమెంట్ రోడ్లు, డ్రైనేజీలు, పక్కా గృహాల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు స్పష్టం చేశారు. సాంఘిక సంక్షేమ హాస్టళ్ళలో మరమ్మతులకు రూ.143 కోట్ల రూపాయలను ప్రభుత్వం మంజూరు చేసిందని, ఇందులో ప్రకాశం జిల్లాకు సుమారు 13 కోట్లను ఇచ్చిందని చెప్పారు. ప్రస్తుత అంబేద్కర్ భవనములో శాశ్వత ప్రాతిపదికన ఫర్నిచర్, మైక్ సిస్టమ్, మరిన్ని ఏ.సీ.లు ఏర్పాటు చేయిస్తానని ప్రకటించారు. అదేవిధంగా అంబేద్కర్ జీవిత చరిత్ర వివరాలతో కూడిన ప్రత్యేక లైబ్రరీని కూడా ఇందులోనే ఏర్పాటు చేసేలా చూస్తానన్నారు. ఒంగోలులో అంబేద్కర్ స్టడీ సర్కిల్ ను కూడా ఏర్పాటు చేయిస్తానని జనార్దన్ రావు ప్రకటించారు. ఆయా విషయాలలో దళిత సంఘాల ప్రతినిధులు చర్చించుకుని తన వద్దకు రావాలన్నారు. పేద ప్రజల అవసరాలు తీర్చడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, తాను కూడా ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ పేద ప్రజలకు అవసరమైన విద్య, వైద్యం, హక్కుల సాధన కోసం అంబేద్కర్ జీవితాంతం పోరాడారని గుర్తు చేశారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి రాజ్యాంగాన్ని రచించిన ఘనత అంబేద్కరుకేదక్కుతుందన్నారు. అంబేద్కర్ స్ఫూర్తితోనే జిల్లా యంత్రాంగం పనిచేస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో అక్షరాస్యత 62% అని, మహిళల్లో ఇది 53% అని తెలిపారు. ఎస్సీ, ఎస్టీల్లో అక్షరాస్యత మరింత తక్కువగా ఉన్నట్లు చెప్పారు. ఈ పరిస్థితిని మార్చడంతో పాటు బడి వయస్సు పిల్లలందరినీ బడిలో చేర్పించేలా జిల్లా యంత్రాంగం దృష్టి పెట్టినట్లు తెలిపారు. అన్ని సంక్షేమ కార్యక్రమాలను, పథకాలను అమలు చేస్తున్నట్లు చెప్పారు. వివిధ సంఘాల నాయకులు ప్రస్తావించిన ఎస్సీ, ఎస్టీల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా కలెక్టర్ ప్రకటించారు. రాష్ట్రంలోనే ప్రకాశం జిల్లాలో ఎక్కువగా బాల్య వివాహాలు జరుగుతున్నాయని, ఎస్సీ, ఎస్టీలలో ఇవి ఎక్కువగా ఉన్నాయని, ఈ పరిస్థితిని సరిదిద్దడంపై యంత్రాంగం దృష్టి సారించినట్లు ఆమె తెలిపారు.ఎమ్మెల్యే విజయ్ కుమార్ మాట్లాడుతూ చరిత్రను తెలుసుకోలేని వారు భవిష్యత్తును నిర్మించలేరన్నారు. అణగారిన ప్రజల జీవితా లలో వెలుగులు నింపేలా సరైన సమయంలో పుట్టిన సరైన మనిషి అంబేద్కర్ అని ఆయన కొనియాడారు. అంబేద్కర్ పోరాట పటిమను నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. అంబేద్కర్ స్ఫూర్తితో మరిన్ని పనులు చేయాల్సి ఉందన్నారు. ఎమ్మెల్సీ, రాజ్యసభ ఎన్నికలు, న్యాయ వ్యవస్థలో రిజర్వేషన్లపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు.మేయర్ మాట్లాడుతూ చట్టాల రూపకల్పనకు, వ్యవస్థల పనితీరుకు ఆధారమైన రాజ్యాంగాన్ని రచించిన గొప్ప మేధావి అంబేద్కర్ అని ప్రశంసించారు. అంబేద్కర్ కేవలం దళితులకుచెందిన వ్యక్తి మాత్రమే కాదని, ఆయన అందరి వాడని ఆమె అన్నారు. అణగారిన వర్గాల ఐక్యత, వారి హక్కుల సాధనకు జీవితాంతం కృషి చేశారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ జీవిత చరిత్ర గురించి కవి, గాయకుడు నూకతోటి శరత్ స్వయంగా రచించి, గానం చేసిన ప్రత్యేక వీడియో గీతాన్ని అతిథులు ఆవిష్కరించి వీక్షించారు. సినిమా థియేటర్లలో విరామ సమయంలో ఈ పాటను ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఎమ్మెల్యే జనార్ధన్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ బి. చిన ఓబులేసు, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మానాయక్, ఎస్సీ కార్పొరేషన్ ఈ.డీ. అర్జున్ నాయక్, ఆర్డీవో లక్ష్మీ ప్రసన్న, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, హౌసింగ్ పీ.డీ. శ్రీనివాస ప్రసాద్, మెప్మా పి.డి. శ్రీహరి, ఏపీ ఈ డబ్ల్యూ ఐ డి సి ఈ ఈ . భాస్కర్ బాబు, ఒంగోలు ఎం.ఈ.ఓ. కిషోర్ బాబు, ఇతర అధికారులు పాల్గొన్నారు. దళిత, గిరిజన సంఘాల నాయకులు నీలం నాగేంద్రం, ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ, చప్పిడి

వెంగళరావు, బిల్లా చెన్నయ్య, తోరతోటి ఆనంద్ మాదిగ, పీ.విజయేంద్ర బహుగుణ, కొమ్ము సుజన్ మాదిగ, సిహెచ్ ఆంజనేయులు, సిహెచ్ రవిశంకర్, దారా అంజయ్య, అశోక్ బాబు, పేరం సత్యం, పొట్లూరి లక్ష్మయ్య, పీ. సుభాష్ చంద్రబోస్, టీ. అంజయ్య, వై. శశిభూషణ్, కోటి మాదిగ, లింగంగుంట రవికుమార్, బొమ్మతోటి రమణమ్మ, ఆదిమూలపు ప్రకాష్, రఘురాం, పెద్దిపోగు కోటేశ్వరరావు, గొట్టిముక్కల సురేష్, చప్పిడి కోటేశ్వరరావు, చేజర్ల ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి షేక్ సైదా, పాల్గొన్నారు. దళిత, గిరిజన సమస్యలను ప్రస్తావిస్తూ వాటి పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని కలెక్టరును, ప్రజాప్రతినిధులను వారు కోరారు. అనంతరం అందరూ కలిసి సహపంక్తి భోజనం చేశారు. అంతకు ముందుగా హెచ్ సి ఎం సెంటరులోని అంబేద్కర్ విగ్రహానికి, అనంతరం కలెక్టరేట్ సెంటరులోని అంబేద్కర్, జగ్జీవన్ రామ్ విగ్రహాలకు ప్రజాప్రతినిధులు, అధికారులు, దళిత సంఘాల ప్రతినిధులు పూలమాల వేసి అంజలి ఘటించి కేక్ కట్ చేశారు.





## సమాజంలో అసమానతలను తొలగించిన నేత అంబేద్కర్

### అల్లూరి జిల్లా కలెక్టర్ ఎస్.దినేష్ కుమార్

సమాజంలో అసమానతలు తొలగించిన నేత బిఆర్ అంబేద్కర్ అని అల్లూరి జిల్లా కలెక్టర్ ఎస్ దినేష్ కుమార్ అన్నారు. అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ఓల్డ్ బస్ స్టాండ్ ఆవరణలో కూటమి నాయకులందరూ ఐకమత్యంగా అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ సమాజంలో ఆసమానతలు తొలగించేందుకు భారత రాజ్యాంగ రూపశిల్పి, భారత డా. బీఆర్ అంబేద్కర్ జీవితకాల కృషి చేశారని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ కొనియాడారు.ఈ సందర్భంగా జనసేన పార్టీ పాడేరు అసెంబ్లీ అరకు పార్లమెంట్ ఇంచార్జ్ వంపూరు గంగులయ్య నేడు134వ జయంతి సందర్భంగా డా!! బీ.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో నివాళులు అర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ నేటి యువత అంబేద్కర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలనీ పిలుపునిచ్చారు.భారత రాజ్యాంగ రూపశిల్పి బాబాసాహెబ్ అంబేద్కర్ జన్మదినం సందర్భంగా ఆయనకు నివాళులు అర్పించారు. సమాజంలో అసమానతలు తొలగించేందుకు ఆయన జీవితకాల పోరాటం చేశారని తెలిపారు. ఆయన ఆలోచనలను ఆదర్శంగా తీసుకుని మన జీవితంలో మార్పులకు సంకల్పించాలని వివరణ ఇచ్చారు.ఈ సందర్భంగా టీడీపీ ఇంచార్జ్ గిడ్డి.ఈశ్వరి మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ చేసిన పోరాటం ప్రతి తరానికి ఉదాహరణగా నిలుస్తుందని అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, అధికార ప్రతినిధిలు, కూటమి నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో మొదటి స్థానంలో నిలిచిన గాయత్రీ విద్యాసంస్థలు



అస్త్రం ప్రతినిధి: ఇంటర్మీడియట్ పరీక్షల్లో అమృత విద్యాసంస్థల విద్యార్థులు సత్తా చాటారు. ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో మండలంలో మొదటి స్థానం సాధించిన అమృత (గాయత్రి) విద్యా సంస్థలను పలువురు అభినందించారు. 2025లో జరిగిన ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో ద్వితీయ ఇంటర్ సయ్యద్ యాసిన్ 986 /1000 మార్కులతో మండలం మొదటి స్థానాన్ని సాధించారు.జి జాహ్నవి - 984 సిహెచ్ మైథిలి -981 మార్కులతో మండలం ద్వితీయ స్థానం తృతీయ స్థానం కైవసం చేసుకోగా.జూనియర్ ఇంటర్ నందు సిహెచ్ మోహన శ్రీ - 462/470 షేక్ సలీమా 450/470 మండలం మొదటి,ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు విద్యార్థిని విద్యార్థులకు శ్రీ గాయత్రి విద్యాసంస్థలు చైర్మన్ సిహెచ్ రామకృష్ణ రావు అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.





## అంబేద్కర్ జయంతి సందర్భంగా రక్త దాన శిబిరం



కందుకూరు అస్త్రం ప్రతినిధి : బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా 14 న కందుకూరు పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో రక్త దాన శిబిరం నిర్వహించారు. కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వర రావు, టిడిపి నాయకులు తలతోటి మస్తాన్ ముఖ్య అతిథులుగా పాల్గొని ఈ రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. అంబేద్కర్ అభిమానులు, యువత ఈ శిబిరం లో రక్త దానం చేశారు. మహనీయుల జయంతులకు ఇలా రక్త దానం చేయడం యువత సామాజిక బాధ్యత కు నిదర్శనం, గత మూడేళ్లుగా అంబేద్కర్ జయంతి కి రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్న రిపోర్టర్ బొజ్జా చంద్ర మోహన్ అభినందనీయుడని అన్నారు. రిపోర్టర్ బొజ్జా చంద్ర మోహన్ మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ మీద అభిమానంతో యువకులు, విద్యార్థులు యేడాది కేడాదికి ఎక్కువ సంఖ్యలో రక్తదానం చేయడానికి వస్తున్న యువకులకు మరియు ఈరోజు రక్తదానం చేసిన వారికి మరియు సహకరించిన ప్రతిఒక్కరికీ పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు. ఒంగోలు రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ వారు రక్త సేకరణ చేసిన ఈ రక్తదాన శిబిరంలో సుమారు 65 మంది రక్త దానం చేశారు.ఈ కార్యక్రమంలోరామాంజనేయులు, కానిస్టేబుల్ శ్రీనివాసులు, పచ్చవ సర్పంచ్ కృష్ణ, గెంటినపల్లి ప్రసాద్, మల్లికార్జున, బాబి, బాలు, రాజా, అక్షయ్, అవినాష్, పాలేటి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి

ఎర్రగొండపాలెం అస్త్రం ప్రతినిధి : ఎర్రగొండపాలెం పట్టణంలోని అంబేద్కర్ నగర్ లో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ప్రకాశం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ ఎర్రగొండపాలెం పట్టణంలోని బాబాసాహెబ్ విగ్రహానికి పూలమాల, పాలాభిషేకం సంఘాల నాయకులు, వివిధ పార్టీల ప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు.

